

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523

తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 353 ఎడిటర్: కె.యువరాజ్ శనివారం 3-10-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు


## విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్..

### సెంట్రల్ కిచెన్లపై సీఎం రేవంత్ ఆదేశాలివే



హైదరాబాద్, అక్టోబర్ 2 (వన్‌నేషన్): తెలంగాణలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్‌కు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. నవంబర్ 30లోగా సెంట్రల్ కిచెన్లు పూర్తయ్యేలా చూడాలని.. డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి సెంట్రల్ కిచెన్ల ప్రారంభమవ్వాలని స్పష్టం చేశారు. ఈరోజు(శుక్రవారం) ముఖ్యమంత్రిని హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులు జూబ్లీహిల్స్ నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా సీఎం సమక్షంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కోసం హరే కృష్ణ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఒప్పందం చేసుకుంది. నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లలో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటు కోసం ఈ సంస్థలు సహకారం అందించనున్నాయి. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్‌లో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ కోసం రూ. 5.17 కోట్ల చెక్కును సీఎం చేతుల మీదుగా హరే కృష్ణ ఫౌండేషన్‌కు జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈవో అనిల్ బాబు అందజేశారు. అలాగే, వికారాబాద్‌లో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రూ.4 కోట్ల చెక్కును హరే కృష్ణ ఫౌండేషన్‌కు చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి సమంత డే, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ అందించారు. నిధులు అందించిన సంస్థల ప్రతినిధులను రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ సమావేశంలో సీఎం మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ట్రాక్ రికార్డును నిర్వహించాలని అన్నారు. విద్యార్థుల శారీరక పెరుగుదల, విద్యా పురోగతి వంటి అంశాలను ఎప్పటికప్పుడు రికార్డు చేయాలని సూచించారు. ఆహారంలో ఇచ్చే పదార్థాల క్యాలరీలను లెక్కించడానికి యాప్‌లను ఉపయోగించుకోవాలని తెలిపారు. బ్రేక్‌ఫాస్ట్ వల్ల విద్యార్థులు సమయానికి పాఠశాలకు చేరుకుంటారని సీఎం అన్నారు. ఆహార నాణ్యత విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.



## స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర

### - ప్రతి ఇల్లు, స్కూల్,పంచాయతీ, మున్సిపాలిటీకి ర్యాంకులు - స్వచ్ఛ అవార్డుల పంపిణీలో సీఎం పిలుపు - ఐవిటీ కాన్పూర్-స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మధ్య నెట్‌జీరో అంశంపై ఎంఓయూ

అమరావతి, అక్టోబర్ 2 (వన్‌నేషన్): స్వచ్ఛాంధ్ర సాధన ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజల భాగస్వామ్యంతోనే అది ఉద్యమంగా మారుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా విజయవాడలో జరిగిన స్వచ్ఛ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. వ్యక్తిగత పరిశుభ్రత నుంచి ఇల్లు, పాఠశాల, కార్యాలయం, గ్రామం, పట్టణం వరకు ప్రతి స్థాయిలో మార్పు రావాలని ఈ సందర్భంగా సీఎం కోరారు. ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛతా కార్యక్రమాలకు కేటాయించాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్‌స్టేషన్లు, రైతు బజార్లు, పరిశ్రమలు, స్వచ్ఛతపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లను

5లో

## ఆతిథ్య రంగంలో క్రికెట్ జోష్

### - వెస్టిన్ చేతికి 'ఆర్పీఎల్' ట్రోఫీ

హైదరాబాద్, అక్టోబర్ 2 (వన్‌నేషన్): ప్రముఖ హాస్పిటాలిటీ విద్యా సంస్థల మధ్య క్రీడా స్ఫూర్తిని, ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో 'రీజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ & హోటల్ మేనేజ్మెంట్' నిర్వహించిన మూడు రోజుల ఇంటర్ కాలేజియేట్ క్రికెట్ టోర్నమెంట్ 'ఆర్పీఎల్ 6.0' (రీజెన్సీ ప్రీమియర్ లీగ్) నాగోల్లోని బీఎస్ఆర్ గ్రౌండ్స్ ఈరోజు ముగిసింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో వెస్టిన్ హోటల్ మేనేజ్మెంట్ కాలేజ్ ఛాంపియన్గా నిలిచింది. ట్రోఫీని కైవసం చేసుకుంది. అద్భుత ప్రదర్శన కనబరిచిన వెస్టిన్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్కు చెందిన ఉజైర్ ఫయాజ్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్', 'మ్యాన్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు కైవసం చేసుకున్నారు. 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు కింద హిల్టన్ హోటల్స్ నుంచి జ్ఞాపికతో పాటు లంచ్ కూపన్, 'మ్యాన్ ఆఫ్ ది సిరీస్' అవార్డు కింద ఐబిస్ హోటల్ నుంచి కాంప్లిమెంటరీ బ్రేక్ఫాస్ట్తో కూడిన ఇద్దరు వ్యక్తులకు ఒక రోజు బస ఓచర్ను అందించారు. ఈ సందర్భంగా రీజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ & హోటల్ మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్ పీ రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆర్పీఎల్ 6.0 అనేది కేవలం ఒక క్రీడా టోర్నమెంట్ మాత్రమే కాదని, భవిష్యత్తు హాస్పిటాలిటీ నిపుణు లలో ఐక్యత, భాగస్వామ్యం, శ్రేష్ఠతను ప్రతిబింబించే అద్భుత వేదిక అన్నారు. ఈ స్ఫూర్తిని కొనసాగిస్తు న్నందుకు రీజెన్సీ గర్వపడుతుంద న్నారు. ఐక్యత, ఉత్సాహం, నైపుణ్యాలను ఎప్పు డూ ప్రోత్సహిస్తూనే ఉంటామ న్నారు. కాలేజీలోని కోర్ క్లబ్బు, చివరి సంవత్సరం విద్యా ర్థులు కనబరిచిన జట్టు స్ఫూర్తే ఈ ఆరో ఎడిషన్ను ఇంతటి ఘన విజయం తెచ్చి పెట్టిందన్నారు. హోటల్ మేనేజ్మెంట్ రంగానికే ఒక చిరస్మరణీయ వేడుకగా తీర్చిదిద్దాయన్నారు. ఇంకా భారీ స్థాయిలో జరగబోయే 'ఆర్పీఎల్ 7.0'లో మీ అంద రికీ స్వాగతం పలకడానికి ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నామన్నారు. ఈ పోటీలో పాల్గొన్న 13 కళాశాలల్లో వెస్టిన్, ఐహెచ్ఎం విద్యానగర్లతో పాటు రీజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ & హోటల్ మేనేజ్మెంట్, డాక్టర్ నారాయణ కాలేజీలు సెమీ-ఫైనల్స్కు అర్హత సాధించాయి. సెమీ-ఫైనల్లో ఐహెచ్ఎం విద్యానగర్పై వెస్టిన్ విజయం సాధించింది. డాక్టర్ నారాయణ కాలేజీపై రీజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ & హోటల్ మేనేజ్మెంట్ గెలుపొందింది. ఫైనల్ మ్యాచ్లో వెస్టిన్ విజేతగా నిలిచింది. రీజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ & హోటల్ మేనేజ్మెంట్ రన్నరప్గా నిలిచింది. అయితే, రీజెన్సీ కాలేజ్ ఈ లీగ్ కు ఆతిథ్యమిచ్చిన విద్యాసంస్థ కావడంతో రన్నరప్ అవార్డును ఐహెచ్ఎం విద్యానగర్కు ప్రదానం చేశారు. ఐహెచ్ఎం విద్యానగర్ జట్టుకు రన్నరప్ ట్రోఫీతో పాటు జ్ఞాపికలు, కెప్టెన్, వైస్ కెప్టెన్లకు మెర్క్యూర్ హోటల్ లంచ్ ఓచర్లు అందజేశారు. రీజెన్సీ కాలేజ్లో జరిగిన ఫైనల్లో 10 ఓవర్లలో వెస్టిన్ కాలేజ్ ఘన విజయం సాధించింది. 'ఆర్పీఎల్ 6.0' ఛాంపియన్గా నిలిచింది. వెస్టిన్ జట్టును రీజెన్సీ కాలేజ్ తరఫున విన్నర్స్ ట్రోఫీ, జ్ఞాపికలు రూ.25,000/- నగదు బహుమతితో సత్కరించారు. అదనంగా, కెప్టెన్, వైస్ కెప్టెన్, అధ్యాపక ప్రతినిధికి హిల్టన్ హోటల్స్ నుంచి మూడు మీల్ ఓచర్లను అందించారు. టోర్నమెంట్లో వారి భాగస్వామ్యం, క్రీడా స్ఫూర్తిని గుర్తిస్తూ 'కరామత్' (ఇండియన్ గ్రేవీస్ & మసాలాస్) తరఫున రీజెన్సీ కాలేజ్ క్రికెట్ జట్టుకు రూ.5,000 నగదు అందించారు.





మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి: 9959154371 / 9963980259

## ఎల్.బి. స్టేడియంలో ఘనంగా గాంధీ 157వ జయంతి వేడుకలు

### గాంధీ మార్గమే దేశానికి శ్రీరామరక్ష: టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్, అక్టోబర్ 2 (వన్‌నేషన్): మహాత్మా గాంధీ జయంతి యావత్ ప్రపంచానికి పండుగని, శాంతిని కోరుకునే ప్రతి ఒక్కరికీ ఇది స్ఫూర్తిదాయకమైన రోజని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. హైదరాబాద్‌లోని ఎల్.బి. స్టేడియంలో నిర్వహించిన గాంధీ 157వ జయంతి వేడుకల్లో ఆయన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీ జయంతి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించి, దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన త్యాగాలను, సత్యం, అహింస, శాంతి, సామాజిక సమానత్వం వంటి ఆశయాలను స్మరించుకున్నారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. గాంధీజీ చూపిన మార్గం దేశానికి శ్రీరామరక్ష వంటిదని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేయవచ్చని అన్నారు. సత్యం, అహింస, శాంతి, సహనం వంటి గాంధేయ విలువలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అంతకుముందు ఎల్.బి. స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను నేతలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, వివేక్ వెంకట్ స్వామి, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతు రావు, ఫయీమ్ ఖురేషీ, అంజన్ కుమార్ యాదవ్, వివిధ కార్పొరేషన్ ఛైర్మన్లు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో 'షోబోట్ సోషల్' గ్రాండ్ లాంచ్





**హైదరాబాద్, అక్టోబర్ 2 (వన్‌నేషన్):** (ఖాజాగూడలో 'షోబోట్ సోషల్ -- పికిల్ డిస్ట్రిక్ట్ ఐ మడికేరి క్రాఫ్ట్ కాఫీ'ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. స్పోర్ట్స్, కాఫీ, హాస్పిటాలిటీని ఒకే వేదికపై అందించేలా షోబోట్ సోషల్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జయేష్ రంజన్, ఐఏఎస్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి. సృజన, ఐఏఎస్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్, మాజీ ఒలింపియన్ టెన్నిస్ క్రీడాకారుడు విష్ణు వర్ధన్, క్రీడాకారిణి సాత్విక సమ, పికిల్‌బాల్ వరల్డ్ కప్ పతక విజేత ప్రశాంతి, తెలంగాణ పికిల్‌బాల్ అసోసియేషన్ సభ్యుడు వంశీ తదితరులు పాల్గొన్నారు. షోబోట్ సోషల్ వ్యవస్థాపకుడు సందీప్ సిన్హా, సహ వ్యవస్థాపకురాలు తప్తి దత్తా, మడికేరి క్రాఫ్ట్ కాఫీ వ్యవస్థాపకురాలు సరితా సర్కార్‌తో పాటు పలువురు క్రీడా రంగ ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# 7Seas Entertainmentకు FICCI BAF Awards 2026లో రెండు అవార్డులు



**హైదరాబాద్, అక్టోబర్ 2 (వన్‌నేషన్):** హైదరాబాద్‌కు చెందిన 7Seas Entertainment Limited సంస్థ ప్రతిష్ఠాత్మక FICCI BAF Awards 2026లో రెండు అవార్డులను అందుకుంది. ముంబైలోని గ్రాండ్ హయత్‌లో జరిగిన అవార్డుల కార్యక్రమంలో సంస్థ రూపొందించిన రెండు ప్రాజెక్టులు అవార్డులను గెలుచుకున్నాయి. Horse World Ride --- Best Mobile Video Sand and Fire - దీవర్ AI -- Photoreal Humans & Animals Horse World Ridవ గుర్రపు స్వారీ, అన్వేషణ నేపథ్యంలో ప్రత్యేకమైన మొబైల్ గేమింగ్ అనుభవాన్ని అందించగా, Sand and Fire AI ఆధారిత ఫోటోరియలిస్టిక్ పాత్రలు, జంతువులు, పరిసరాలతో విజువల్ స్టోరీటెల్లింగ్‌ను ఆవిష్కరించింది. అదే సమయంలో సంస్థ రూపొందించిన Ultimate Womenµs Cricket League మొబైల్ గేమ్‌కు Mobile Video Game విభాగంలో Runner-Up గుర్తింపు లభించింది. అలాగే నెల్లూరుకు చెందిన నిర్మల కాఫీ వర్క్స్ కోసం రూపొందించిన ప్రకటన చిత్రంలో AI వినియోగానికి గాను సంస్థకు 'దీవర్ AI for Ad Film Productionµ విభాగంలో నామినేషన్ లభించింది.



7Seas Entertainment మేనేజింగ్ డైరెక్టర్ ఎల్. మారుతీ శంకర్ మాట్లాడుతూ గేమింగ్ మరియు AI ఆధారిత కంటెంట్ విభాగాల్లో రెండు అవార్డులు రావడం సంస్థకు గర్వకారణమని తెలిపారు. సృజనాత్మకత, నాణ్యత, కొత్త తరహా విజువల్ స్టోరీటెల్లింగ్‌పై మరింత దృష్టి పెట్టనున్నట్లు చెప్పారు.

### హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు

7Seas Entertainment మొబైల్, PC, వెబ్ ప్లాట్‌ఫారమ్‌ల కోసం డిజిటల్ గేమ్స్, ఇంటరాక్టివ్ కంటెంట్‌ను అభివృద్ధి చేస్తోంది. గేమ్ డిజైన్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, యానిమేషన్, క్వాలిటీ అష్యూరెన్స్, పబ్లిషింగ్ తదితర విభాగాల్లో సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. సంస్థ ఎంపిక చేసిన AI-assisted workflowsను డిజైన్, టెస్టింగ్, విజువల్ డెవలప్‌మెంట్, కంటెంట్ ప్రొడక్షన్‌లో ఉపయోగిస్తోంది. అయితే మేధో సంపత్తి హక్కులు, గోప్యత, నాణ్యత, తుది విడుదలకు సంబంధించిన నిర్ణయాలు మానవుల ఆధ్వర్యంలోనే కొనసాగుతాయని సంస్థ తెలిపింది.

# నాగన్ పల్లి గ్రామంలో బి ఆర్.ఆర్. ఫౌండేషన్ సహకారంతో రోడ్ సేఫ్టీ భారీకేట్లు ఏర్పాటు



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 2 (వన్‌నేషన్):** ఇబ్రహీంపట్నం మండలం నాగన్ పల్లి లో రోడ్ సేఫ్టీ బారికేట్లు ఏర్పాటు చేయడం జరిగింది. నాగన్ పల్లి గ్రామంలో గత నెల రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో వరుసగా జరుగుతున్న ప్రమాదాలను. బి.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామి రెడ్డి దృష్టికి పోల్కంపల్లి నాగంపల్లి మాజీ ఎంపీటీసీ మంగ రవీందర్, దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.రోడ్ సేఫ్టీ కోసం భారీకేట్లతో స్కూల్ ఆవరణంలో కూడా ప్రమాదాలను కొంతైనా నివారించవచ్చని రామిరెడ్డి సహకారంతో మా గ్రామానికి ఆరు బారికేట్లు పంపించడం జరిగింది. గ్రామ సర్పంచ్ భర్తల యాదయ్య, ఉప సర్పంచ్ పగిడిమర్రి జంగయ్య, వార్డ్ మెంబర్స్ దారు శరత్ చందు, రాకేష్. బంగారు పుష్ప. మేకల యాదమ్మ. మాజీ సర్పంచ్ లక్ష్మీ గౌడ్ మాజీ వార్డ్ నెంబర్లు కాటంరాజు, కట్ట శ్రీనివాస్ ,నిట్టు ఐలయ్య ,రాసుల మల్లేష్ , మేడి బాయ్ ఆనంద్, అంజయ్య, రవికుమార్, పెదిగారి శ్రీరాములు, ఇబ్రహీం. గ్రామ పెద్దలు యువకులు పాల్గొని రోడ్డుకు వేయించడం జరిగింది. సర్పంచ్ ఉప సర్పంచ్ మాజీ మెంబర్లు గ్రామ ప్రజలు బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రికి లేఖలు

- పోస్ట్ కార్డు ఉద్యమానికి అనూహ్య స్పందన
- భారీ సంఖ్యలో తరలివచ్చిన జర్నలిస్టులు



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 2 (వన్‌నేషన్):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (TUWJ-H-143) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించిన పోస్ట్ కార్డు ఉద్యమానికి రంగారెడ్డి జిల్లాలో అనూహ్య స్పందన లభించింది. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు కూడా క్యాస్ లెస్ హెల్త్ కార్డులు అమలు చేయాలనే డిమాండ్ తో యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారభించారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని శేరిలింగంపల్లి గుల్మోహర్ పార్క్ పోస్ట్ ఆఫీస్ వద్ద జర్నలిస్టులు పోస్ట్ కార్డు ఉద్యమం ప్రారంభించారు. కార్యక్రమంలో యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విఠల్ రెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉప్పరి రమేష్ సాగర్, ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, జిల్లా మాజీ




ఉపాధ్యక్షులు గంట్ల రాజిరెడ్డిలు పాల్గొని జర్నలిస్టుల సమస్యలపై ముఖ్యమంత్రికి పోస్టు కార్డులు రాశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన జర్నలిస్టులకు స్వరాష్ట్రంలో అన్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. హెల్త్ కార్డుల విషయంలోనే కాకుండా ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్ ల మంజూరిలో కూడ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల క్యాస్ లెస్ హెల్త్ కార్డుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వందలాదిమంది పోస్ట్ కార్డులు రాశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సతీష్ ముదిరాజ్, రాజు సాగర్, జే. కృష్ణ, మహేష్ కుమార్, శివ ముదిరాజ్, పరమేష్, శ్రీకాంత్, కృష్ణ, పులి అశోక్, దేవేందర్, మల్లేష్ కుమార్, కొమురయ్య, కృష్ణ, శ్రీనివాస్, సీతారాం, రవి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరులో ఘనంగా (KVPS) 29వ ఆవిర్భావ దినోత్సవం



**ఎమ్మిగనూరు అక్టోబర్ 2 MD యూసుఫ్ (వన్ నేషన్) :** 1998 అక్టోబర్ 2న స్థాపించిన కెవి పిఎస్ సంఘం నేటికీ 28 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మిగనూరు మండల కమిటీ ఆధ్వర్యంలో KVPS ఆఫీస్ నందు ఖపూూ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ తిమ్మన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమలో KVPS జిల్లా అధ్యక్షులు ఎస్ దేవ సహాయం మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని



కులవ్యవస్థ భారతదేశం లోనేఉంది. తోటిమనిషిని మనిషిగా చూడని అత్యంత హీనమైన దుర్మార్గమైన సంస్కృతి నేటికి మన దేశంలో కొనసాగుతుంది. స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు దాటినా దళితులపై కులవివక్ష, అసమానతలు, అంటరానితనం, దాడులు, హత్యలు, అత్యాచారాలు నిత్యం కొనసాగుతూనే ఉన్నాయి అన్నారు.

1998 లో ఆత్మ గౌరవం. సమానత్వం.. కుల నిర్మూలన పోరాట లక్ష్యాలతో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (KVPS) ఏర్పడి దళితుల పక్షాన నికరంగ నిలబడి రాజీ లేని పోరాటాలు చేసి ఏకసభ్య కమిషన్, జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫార్సులు, స్మశానాల సమస్య పరిష్కారం కోసం జివో 1235, దళిత గిరిజన ప్రాంతాల అభివృద్ధి కి నిధులు కేటాయించాలని సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించటం జరిగింది. దళితులపై జరుగుతున్న దాడులపై, వివక్ష రూపాలను అంతమెందించటానికి ఐక్య పోరాటాల ద్వారా కృషి చేస్తుంది. కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన మనువాద మతోన్మాద మోడీ బి.జె.పి ప్రభుత్వం దుర్మా ర్గమైన పాలన చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్మటం, మనువాద మతోన్మాదంతో ఆధిపత్య పెత్తందార్లు దళితులపై దాడులు, హత్యలు,అత్యాచారాలు, సాంఘిక బహిష్కరణ లు చేస్తున్నా వారిని కాపాడేందుకు రక్షణ గా ఉన్నచట్టాలు మారుస్తోంది. దళితుల హక్కులను కాలరాస్తున్నారు. దళితుల పథకాలపైనోరుమెదపటం లేదు. దాడుల పై చర్యలు తీసుకోవటం లేదు. దళితుల రిజర్వేషన్లు కాపాడుకోవటానికి, రాజ్యాంగాన్ని కాపాడు కోవటానికి, దళితుల చట్టాలను, హక్కులను రక్షించ టానికి దళితులందరికీ సమాన అవకాశాలు, సమాన హక్కులు ఉండాలని ఐక్యత పోరాటాలకు కెవిపియస్ కృషి చేస్తుంది అన్నారు. తదనంతరం ఖపూూ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ నందు అనారోగ్యంతో చికిత్స పొందుతున్నటు వంటి వారికి మరియుగర్భిణీ స్త్రీలకు యాపిల్ పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కెవిపిఎస్ నాయకులు చీరాల దొడ్డి ఆంజనేయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చర్మ కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి సుమాల ఆంథోనీ,కెవిపిఎస్ మండల అధ్యక్షులు చిన్నప్ప, ఉపాధ్యక్షులు సుమాల రాజు, ఉడేకల్ ఆనందు, గుంటేప్ప, కలుగొట్ల రంగన్న, ఎర్రకోట అరుణ్ మండల నాయకులు చీరాల దొడ్డి లక్ష్మన్న, కలగుట్ల ఈరన్న, గంగన్న, కందనాతి సతీష్ సోగనూర్ కుమార్, లక్ష్మన్న, భగవంతు, ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.



# విలేకర్లపై తప్పుడు వార్తలు రాసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

## -సర్కిల్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేసిన విలేకరులు



**మేడ్చల్, అక్టోబర్ 2 (వన్‌నేషన్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం కీసర సర్కిల్ జవహర్ నగర్ పరిధిలో బయటి నుండి వచ్చిన కొంతమంది వ్యక్తులు విలేకరుల అవతారంలో మేము పత్రిక సంబంధించిన ఎడిటర్లము న్యూస్ ఛానల్ సంబంధించిన ఓనర్లమని చెప్పి కార్డును చూపించి అక్రమాలకు పాల్పడుతూ స్థానిక విలేకరుల నైతికతను దెబ్బతీసేలా 200 మంది రిపోర్టర్లు ఉన్నారని వార్తలు సరిగా రాయడం రాదని జర్నలిజం పేరుతో కొందరు వ్యక్తులు అనధికారికంగా వ్యవహరిస్తూ నిర్మాణ రంగానికి చెందిన వ్యక్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నారి ఆధారాలు లేకుండా రిపోర్టర్లపై తప్పుడు వార్తలు వ్రాసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదులుకు ఫిర్యాదు చేసిన విలేకర్లు స్థానిక విలేఖర్ల వివరాల ప్రకారం కొందరు వ్యక్తులు జిల్లా స్టాఫర్లు, మండల రిపోర్టర్లమని హోదాలను పేర్కొంటూ నిర్మాణదారులు, బిల్డర్లను సంప్రదిస్తున్నారని తెలిపారు.

జవహర్ నగర్ డేట్‌లైన్‌తో పనిచేస్తున్న ప్రతి ఒక్కరి గుర్తింపు, సంస్థ వివరాలు, కార్యకలాపాలను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని పోలీసులను కోరారు. పత్రికా రంగం పేరును అడ్డుపెట్టుకుని ఎవరైనా వ్యక్తులు అక్రమ వసూళ్లు లేదా బెదిరింపులకు పాల్పడితే, ఆధారాలతో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీఐ సైదులు మాట్లాడుతూ, జర్నలిజం పేరుతో ఎవరైనా వ్యక్తులు అక్రమ చర్యలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు అందితే వాటిపై విచారణ చేపడతామని తెలిపారు. జవహర్ నగర్ ప్రాంతంలో పనిచేస్తున్న విలేకర్ల వివరాలను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నట్లు స్థానిక జర్నలిస్టులు తెలిపారు. నిజమైన విలేకరులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తారని పేర్కొన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం వార్తలను ఉపయోగించే విధానాన్ని అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.

# జోయాలుక్కాస్ చందానగర్ షోరూమ్ అక్టోబర్ 2 నుండి 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో'తో మెరిసిపోనుంది



**చందానగర్, అక్టోబర్ 2 (వన్‌నేషన్):** జోయా లుక్కాస్, ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్ చందానగర్ లోని ఉన్న తమ షోరూమ్‌లో అక్టోబర్ 2, 2026 నుండి 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో'తో హైదరాబాద్ ను మెరిపించడానికి సిద్ధమైంది. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ ప్రదర్శన, వజ్రాభరణాలలో నైపుణ్యం, సొబగులు, సరికొత్త ఆవిష్కరణల అపురూప వేడుకను అందిస్తుంది. పెళ్లిళ్ళకు వాడే అద్భుతమైన నగల సెట్‌ల నుండి నిత్యం ధరించే ఆధునిక ఆభరణాల వరకు, ఈ షోలో కాలాతీతమైన సంప్రదాయం, ఆధునికత కలగలిసిన ఆభరణాలు లభ్యమవుతాయి. ప్రతి డిజైన్ ఒక కళాఖండం, ఈ షో జరిగే పరిమిత కాలం వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్ మరియు వీణ అయిన డాక్టర్ జోయ్ అలుక్కాస్ ఇలా అన్నారు: "బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో అనేది వజ్రాల శాశ్వతమైన ఆకర్షణకు మరియు ఆభరణాల రూపకల్పనలో మా పరిపూర్ణతకు నివాళి. హైదరాబాద్ మా ప్రయాణంలో ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, ప్రదర్శన సమయంలో 1 లక్ష రూపాయలు మరియు అంతకంటే ఎక్కువ విలువైన వజ్రాభరణాలు కొనుగోలు చేసిన ప్రతి వినియోగదారుడికి ఒక ఉచిత బంగారు నాణెం లభిస్తుంది. ఇది షాపింగ్ అనుభవానికి మరింత మెరుపును జోడిస్తుంది. అత్యంత ప్రత్యేకంగా నిర్వహించబడుతున్న 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' హైదరాబాద్ లోని చందానగర్ షోరూమ్‌లో 2026 అక్టోబర్ 18 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. సందర్శకులను వజ్రాల అద్భుతమైన ప్రపంచాన్ని అన్వేషించడానికి ఆహ్వానిస్తున్నాము, ఇక్కడ ప్రతి ముక్క విలాసం, ప్రేమ మరియు కాలాతీతమైన ఆకర్షణ కథను చెబుతుంది.

# మేడ్చల్ జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడిగా ఎం. రాంరెడ్డి, కార్యదర్శిగా ఎల్. సత్యప్రసాద్ ఎన్నిక...

## - నూతన కార్యవర్గాన్ని అభినందించిన రాష్ట్ర నాయకులు...





**హైదరాబాద్ /అక్టోబర్ 02/వన్ నేషన్ :** తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం కూకట్పల్లిలోని పి.ఎన్.ఎం. హైస్కూల్ నందు గురువా రం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సమావేశం అనంతరం నిర్వహించిన జిల్లా శాఖ నూతన కార్య వర్గ ఎన్నికలలో ఉపాధ్యా యులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఉత్కంఠ భరితం గా సాగిన ఈ ఎన్నికల ఫలితాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌరంపేట ప్రధా నోపాధ్యాయులు ఎం. రాంరెడ్డి తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానో పాధ్యా యు ల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ అధ్యక్షుడిగా ఘన విజయం సాధించారు. అలాగే, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడిపల్లి ప్రధానోపాధ్యాయులు ఎల్. సత్యప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యా రు. సంఘం గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాస ప్రభాకర్, కోశాధికారిగా డి. వరలక్ష్మి ఎన్నిక కాగా, రాష్ట్ర కౌన్సిలర్లుగా ఎస్. అరుణ్ జ్యోతి, ఎల్.సి. గోపాల్ లు ఎన్నికైన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగా ణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానో పాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి మరియు కోశాధి కారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యవర్గ సభ్యులను రాష్ట్ర నాయకులు ఘనం గా సత్కరించి అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయుల సర్వీస్ సమస్యల పరిష్కా రానికి, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నూతన కమిటీ మరింత అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భం గా రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# పెద్దకంచ భూ పోరాటం కమిటీ

## - దొరస్వామి నాయుడు రౌడీలతో మాపై దాడి- కప్పపహాడ్ దళిత కుటుంబాలు ఆరోపణ



**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 2 (వన్‌నేషన్):** ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలో మా తాత భూములు మాకే కావాలని పోరాటం చేస్తున్నారు. 1956లో కాజా మొయినుద్దీన్ వద్ద మా తాతలు సర్వేనెంబర్ 144 నుండి 159 వరకు మొత్తం భూమి 209 ఎకరాల భూమిని కొనుగోలు చేసినారు. అప్పటినుండి ఇప్పటివరకు భూమిపై పంటలు పండిస్తూ జీవనం గడుపుకుంటున్నారు 1974 -75 లో మాకు 38ఈ రావలసి ఉండే కొంతమంది పెత్తందారులు మా కంచపై కావలిగా ఉన్న ముదిరాజులకు 12 మందికి 38 ఈ అక్రమంగా ఇచ్చారు. 1957లో మాకు కోర్టుడిగ్రీ ఇచ్చింది దానిని మా పూర్వీకులకు అవగాహన లేనందున ఇంప్లిమెంట్ చేసుకోలేకపోయాము అట్టి భూమిపై ముదిరాజులు పట్టాగా నమోదు చేసుకున్నారు. పోర్జరీ సంతకాలతో 2002 లో ముదిరాజులు కృష్ణారావు అనే వ్యక్తికి అమ్ముకున్నారు. అప్పుడే మా భూములు అమ్మడానికి మీరెవరు అని ప్రశ్నించినాము. అప్పటినుండి ఇప్పటివరకు భూ పోరాటం చేస్తూనే ఉన్నాము. మేము గత వారంలో మా పొలం దగ్గర వెళ్లి చదును చేసుకుంటుండగా ఈ పొలం మీకు ఎక్కడిది రా అని దొరస్వామినాయుడు కొంతమంది గుండా గిరీలను మా పైకి దాడికి పంపి మాపైనే కేసులు పెట్టడం జరిగింది.చాతాల జంగయ్య సిపిఎం పార్టీ జిల్లా నాయకుడు భూస్వాములకు తొత్తుగా వ్యవహరిస్తూ మాపైన కేసులు పెట్టి మా ఇండ్ల పైకి పోలీసులను పంపి భయాందోళనలకు గురి చేస్తున్నాడు.ఎన్ని కేసులు పెట్టినా ఈ భూ పోరాటం మాత్రం ఆగదు మా తాతల భూమి సాధించుకునే అంతవరకు ఈ పోరాటాన్ని ఐక్యంగా చేస్తామని పెదకంచ భూ పోరాటం కమిటీ నాయకులు అన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు నాయకులు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బోడుప్పల్‌లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు




**బోడుప్పల్/అక్టోబర్ 02/వన్ నేషన్ :** బోడుప్పల్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మహాత్మా గాంధీ చిత్రపటాని కి మరియు విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు.ఈ సంద ర్భం గా వారు మాట్లాడు తూ.. మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమా జానికి ఎంతో స్ఫూర్తిదాయక మని అన్నా రు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం, ప్రజలందరి నీ ఏకతాటిపైకి తీసుకు వచ్చిన విధానం చిరస్మరణీ యమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నా రు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ప్రజాసేవలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

# సంతోష్ నగర్ సర్కిల్‌లోని ఆర్.ఎస్.బ్రదర్స్ ని ఘనంగా ప్రారంభించిన సినీ తార నిధి అగర్వాల్



**ఎల్బీనగర్ ప్రతినిధి,వన్ నేషన్ న్యూస్ అక్టోబర్ 02:** వస్త్రప్రియుల్ని అలరిస్తున్న బ్రాండ్ ఆర్.ఎస్.బ్రదర్స్ తమ 20వ షోరూమ్‌ను సైదాబాద్, సంతోష్‌నగర్ సర్కిల్‌లో అక్టోబర్ 2న శుభారంభం చేశారు. ఈ సరికొత్త మెగా షాపింగ్‌మాల్ ఘనమైన ప్రారంభోత్సవం సుప్రసిద్ధ సినీతార నిధి అగర్వాల్ చేతుల మీదుగా జరగడం విశేషం. ఈ శుభారంభం సందర్భంగా పెద్ద ఎత్తున విచ్చేసిన సందర్శకులను ఉద్దేశిస్తూ, నిధి అగర్వాల్– "విశ్వసనీయతకు, సంప్రదాయ విలువలకు, అధునాతన ఫ్యాషన్లకు ఆర్.ఎస్.బ్రదర్స్ నిలువెత్తు ప్రతిబింబం" అన్నారు. ఈ వేడుకను తిలకించేందుకు విచ్చేసిన స్థానిక కుటుంబాల వారిని ఆర్.ఎస్.బ్రదర్స్ యాజమాన్యం హృదయపూర్వక స్వాగతం పలికింది. కుటుంబంలోని అన్ని తరాల వారి అభిరుచులను, అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఫ్యాషన్లలో వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ, అందుబాటు ధరలలో విశ్వసనీయ వస్త్రవిశేషాల్ని అందించడంలో తమ సంస్థ ఎప్పుడూ ప్రథమ శ్రేణిలోనే ఉంటుందని, ఎప్పటికప్పుడు సరికొత్త మైలురాళ్ళను అధిగమిస్తూ, ముందుకు సాగిపోతూ ఉంటుందని ఆర్.ఎస్. బ్రదర్స్ యాజమాన్యం వినమ్రంగా వెల్లడించింది. పి. వెంకటేశ్వర్లు, ఎస్. రాజమౌళి, టి. ప్రసాదరావు, మరియు స్వర్గీయ పి. సత్యనారాయణ నెలకొల్పిన ఈ సంస్థ తన సుదీర్ఘ ప్రయాణంలో కస్టమర్ల ఆదరాభిమానాలను చూరగొని, మున్ముందుకు సాగిపోతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వాహకులు ఈ విధంగా ప్రసంగించారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు








**ఎల్బి.నగర్ ప్రతినిధి,వన్ నేషన్ , అక్టోబర్ 02:** ఆదిత్య డిగ్రీ కళాశాల, ఎల్‌బీనగర్‌లో మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులలో గాంధీజీ సిద్ధాంతాలు, సత్యం, అహింస, శాంతి, క్రమశిక్షణ మరియు దేశభక్తి పట్ల అవగాహన పెంపొందించేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రత్యేక పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. గాంధీజీ జీవితం, స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పాత్ర, దేశానికి ఆయన చేసిన సేవలు మరియు ఆయన ఆశయాలపై విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు దేశభక్తి, సామాజిక బాధ్యత, సేవాభావం పెంపొందించేందుకు అవకాశం కలిగింది. పోటీలో పాల్గొన్న విద్యార్థులను కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ ఆర్ నాగేంద్ర బాబు, అధ్యాపకులు అభినందించారు. గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని కళాశాల ప్రతినిధులు పేర్కొన్నారు.

# మేడిపల్లి లో ఇద్దరు బాలురు అదృశ్యం..





**మేడ్చల్,మేడిపల్లి/అక్టోబర్ 02/వన్ నేషన్:** మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా మెడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు బాలురు అదృశ్యమైన ఘటన కలక లం రేపింది. సెలవు దినం కావడంతో ఇంటి నుంచి బయటకు వెళ్లిన పిల్లలు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పోలీసులు తెలిపిన వివరా ల ప్రకారం.. బొడుప్పల్ లోని మల్లికార్జున్ నగర్ ప్రాంతం లో నివసించే వీర్నగరి సాయి (14), తన స్నేహితు డైన థాబెటి సాయి నాథ్ లోకేష్‌తో కలిసి ఆడుకునేం దుకు అక్టోబర్ 2వ తేదీన ఉదయం బయటకు వెళ్లారు.తొలుత ఇంట్లోనే ఆడుకున్న ఇద్దరు బాలు రూ..ఆ తర్వాత బయట ఆడుకోవడానికి వెళ్తున్నా మని ఇంట్లో చెప్పి వెళ్లారు. అయితే, ఎంతసే పటికీ వారు ఇంటికి తిరిగి రాక పోవడంతో కుటుంబ సభ్యు ల్లో ఆందోళన మొదలైంది. బంధువులు, స్నేహితులు, చుట్టుపక్కల ప్రాంతాలు, తెలిసిన వారి ఇళ్లలో వెతికినప్పటికీ బాలుర ఆచూకీ లభించ లేదు. దీంతో బాలుడి తల్లి థాబెటి శ్రీలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు మెడిపల్లి పోలీసులు వెంటనే స్పందిం చి మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ప్రస్తు తం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

### సమాచారం ఇస్తే తక్షణ స్పందన:

అదృశ్యమైన బాలుర ఆచూకీ లేదా వారి గురించి ఏవైనా సమాచారం తెలిసిన వారు వెంటనే స్పందించి మెడిపల్లి పోలీస్ స్టేషన్‌కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు.

# మేడిపల్లిలో ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

## తుంగతుర్తి రవి ఆధ్వర్యం లోమహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలు



**మేడ్చల్,మేడిపల్లి/అక్టోబర్ 02/వన్ నేషన్ :** మేడిపల్లి డివిజన్ పరిధిలో జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. మేడిపల్లి డివిజ న్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యం లో జరిగిన ఈ వేడుకల్లో బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ ప్రత్యేక అతిథిగా పాల్గొని సందడి చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మేడిపల్లి వీరాంజ నేయ ఆలయం వద్ద మరి యు పర్వతాపురం వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహాలకు డిప్యూటీ కమిషనర్ శైలజ, కాంగ్రెస్ శ్రేణులు పూలమాల లు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం స్థాని కులకు సుమారు 300కు పైగా పండ్ల, పూల మొక్కల ను పంపిణీ చేశారు. అలాగే, స్థానిక 'అమ్మఒడి' అనాథాశ్ర మాన్ని సందర్శించి, అక్కడ ఉన్న సుమారు 50 మంది అనాథ పిల్లలకు పండ్లను పంపిణీ చేసి వారిలో ఉత్సా హం నింపారు.ఈ సందర్భం గా అతిథులు మాట్లాడు తూ స్వాతంత్ర్య ఉద్యమం లో మహాత్మా గాంధీ పాత్ర మరువలేనిదని, శాంతి, అహింస అనే రెండు బలమై న ఆయుధాలతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడని కొనియాడారు. భారతదేశం ఉన్నంతకాలం గాంధీజీ ఆశయాలు చిరస్మరణీయ మని, ప్రతి భారతీయుడు ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన తుంగతుర్తి రవిని డిప్యూటీ కమిషనర్ శైలజ మరియు ఇతర నాయకులు ప్రత్యేకం గా అభినందించారు.

తుంగతుర్తి రవి మాట్లాడు తూ..తన ఆహ్వానాన్ని మన్నించి వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్నివిజయవంతం చేసిన డిప్యూటీ కమిషనర్ శైలజకు, డిసిసి నాయకుల కు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు హృదయపూర్వక కృతజ్ఞత లు తెలిపారు.ఈ కార్యక్ర మంలో డిసిసి జనరల్ సెక్రెటరీ జలంధర్ రెడ్డి, బుచ్చి యాదవ్, డిసిసి సెక్రెటరీ బండారి రవీందర్, మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి శ్రీరాములు, పలు డివిజన్ల నాయకులు, మహిళా విభాగం, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చర్లపల్లి డివిజన్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటన

### - అభివృద్ధి పనుల పరిశీలన



**ఉప్పల్ /అక్టోబర్ 02/వన్ నేషన్ :** ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం ఉమ్మడి చర్లపల్లి డివిజన్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. మోడీ విస్టా హోమ్స్, ఈసీ నగర్, శుభోదయ నగర్ కాలనీలలోయె కాలిట్రైన్ నడిపి జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా స్థానిక ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొదటగా మోడీ విస్టా హోమ్స్‌కు సంబంధించిన కనెక్టింగ్ రోడ్ల అభివృద్ధి పనుల పురోగతిని ఎమ్మెల్యే పరిశీలించారు. పనుల తీరుపై సంబంధిత అధికారులు, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టకుండా పాటించాలని, నిర్దేశిత సమయానికి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. అనంతరం ఈసీ నగర్‌లో జరుగుతున్న రోడ్లు, వర్షపు నీటి కాలువల (స్ట్రామ్ వాటర్ డ్రైన్) నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. వర్షకాలంలో నీరు నిలిచిపో కుండా డ్రైనేజీ వ్యవస్థను పటిష్టంగా నిర్మించాలని, రోడ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో భాగంగా శుభోదయ నగర్ కాలనీలోనూ ఆయన కలియదిరిగారు. కాలనీ వాసులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. కాలనీలో రోడ్లు, మురుగునీటి పారుదల, వీధి దీపాలు, పారిశుధ్యం తదితర మౌలిక వసతుల సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా ఆలకించిన ఆయన, వెంటనే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, చర్లపల్లి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడమే ధ్యేయంగా అభివృద్ధి పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు మరియు రవాణా సౌకర్యాలను కల్పించేందుకు తాను నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్.ఎస్.బ్రదర్స్ 20వ షోరూమ్

### అక్టోబర్ 2న సైదాబాద్, సంతోష్ నగర్ సర్కిల్‌లో శుభారంభం




**సంతోష్‌నగర్, అక్టోబర్ 2 (వన్‌నేషన్):** వస్త్రప్రి యుల్ని అలరిస్తున్న బ్రాండ్ ఆర్.ఎస్.బ్రదర్స్ తమ 20వ షోరూమ్‌ను సైదాబాద్, సంతోష్‌నగర్ సర్కిల్‌లో అక్టోబర్ 2న శు భారంభం చేశారు. ఈ సరికొత్త మెగా షాపింగ్ మాల్ ఘనమైన ప్రారంభోత్సవం సుప్రసిద్ధ సినీతార నిధి అగర్వాల్ చేతుల మీదుగా జరగడం విశేషం. ఈ శుభారంభం సందర్భంగా పెద్ద ఎత్తున విచ్చేసిన సందర్శ కులను ఉద్దేశిస్తూ, నిధి అగర్వాల్– "విశ్వసనీయతకు, సంప్రదాయ విలువలకు, అధునాతన ఫ్యాషన్లకు ఆర్.ఎస్.బ్రదర్స్ నిలువెత్తు ప్రతిబింబం" అన్నారు. ఈ వేడుకను తిలకించేందుకు విచ్చేసిన స్థానిక కుటుంబాల వారిని ఆర్.ఎస్.బ్రదర్స్ యాజమాన్యం హృదయపూర్వక స్వాగతం పలికింది. కుటుంబంలోని అన్ని తరాల వారి అభిరుచులను, అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఫ్యాషన్లలో వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ, అందుబాటు ధరలలో విశ్వసనీయ వస్త్రవిశేషాల్ని అందించడంలో తమ సంస్థ ఎప్పుడూ ప్రథమ శ్రేణిలోనే ఉంటుందని, ఎప్పటికప్పుడు సరికొత్త మైలురాళ్ళను అధిగమిస్తూ, ముందుకు సాగిపోతూ ఉంటుందని ఆర్.ఎస్. బ్రదర్స్ యాజమాన్యం వినమ్రంగా వెల్లడించింది. శ్రీ పి. వెంకటేశ్వర్లు, శ్రీ ఎస్. రాజమౌళి, శ్రీ టి. ప్రసాదరావు, మరియు స్వర్గీయ శ్రీ పి. సత్యనారాయణ గారలు నెలకొల్పిన ఈ సంస్థ తన సుదీర్ఘ ప్రయాణంలో కస్టమర్ల ఆదరాభిమానాలను చూరగొని, ముమ్ముందుకు సాగిపోతోంది. ఈ సందర్భాన్ని పురస్కరిం చుకుని నిర్వాహకులు ఈ విధంగా ప్రసంగించారు.




శ్రీ పి. వెంకటేశ్వర్లు (ఫౌండర్ & ఛైర్‌పర్సన్): "అనేక దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న మా సంస్థ మీ ఆశీస్సులతో 20వ షోరూమ్‌ను ప్రారంభించడం మాకు ఎంతో సంతోషంగా ఉంది. సైదాబాద్ మరియు ఆ పరి సర ప్రాంతాల వారి అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన వైవిధ్యభరిత వస్త్రశ్రేణిని, ఫ్యాషన్లను, అందుబాటు ధరలలో ఒకేచోట అందజేయడం మాకు ఎంతో ఆనందంగా ఉంది." శ్రీ ఎస్. రాజమౌళి (ఫౌండర్ & మేనేజింగ్ డైరెక్టర్): "సైదాబాద్‌లోని ఈ సరికొత్త మెగా షోరూమ్ వినూత్న షాపింగ్ అనుభూతి ని మీకు అందిస్తుందని, షాపింగ్‌ప్రియుల్ని తప్పకుండా అలరిస్తుందని మా ప్రగాఢ విశ్వాసం. మీరు కోరుకునే వెరైటీ డిజైన్లు ఇక్కడ తప్పక లభిస్తాయి." శ్రీ టి. ప్రసాదరావు (ఫౌండర్ & హోల్–టైం డైరెక్టర్): "సైదాబాద్‌లోని మా కస్టమర్ల అభిరుచుల్ని దృష్టిలో ఉంచుకుని ఇక్కడి సంతోష్‌నగర్ సర్కిల్‌కు మా మెగా షోరూమ్‌ను విస్తరించాం. ఈ ప్రాంతంలోని కుటుంబాలవారు మా సేవలను తప్పకుండా వినియోగించుకోగలరని విశ్వసిస్తున్నాం." పవిత్ర దసరా నవరాత్రుల శుభసందర్భంగా పూర్తి కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆర్.ఎస్.బ్రదర్స్ అందిస్తున్న ప్రత్యేక కలెక్షన్లు: మహిళల కోసం: అందమైన కంచి పట్టుచీరెలు, ఫ్యాన్సీ చీరెలు, భారతదేశ వ్యాప్తంగా మాస్టర్ వీవర్స్ రూపొందిస్తున్న కళాత్మక సమర్పణలు, పెళ్లి కుమార్తెకు వన్నె తెచ్చే వైవిధ్యభరిత సంప్రదాయ వస్త్రాలు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**

## వియత్నాం కళాకారుల సాహస విన్యాసాలతో

# హైదరాబాద్‌లో అంతర్జాతీయ సర్కస్ ఫెస్టివల్

### రాంబో ఇంటర్నేషనల్ సర్కస్ ఘన ప్రారంభం

**హైదరాబాద్, అక్టోబర్ 2 (వన్‌నేషన్):** నగరంలో వినోద ప్రపంచానికి సరికొత్త శోభను తీసుకొస్తూ రాంబో ఇంటర్నేషనల్ సర్కస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సర్కస్ ఫెస్టివల్ ఘనంగా ప్రారంభమైంది. యూసుఫ్‌గూడ శ్రీ సత్యసాయి నీ గమగమం, శ్రీనగర్ కాలనీలో అక్టోబర్ 2 నుంచి 11 వరకు ఈ ప్రత్యేక ప్రదర్శనలు జరుగుతున్నాయి. ఈ ఫెస్టివల్‌లో భారతదేశంలో తొలిసారిగా వియత్నాం దేశానికి చెందిన సర్కస్ కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. సర్కస్ రంగంలో సంవత్సరాల అనుభవం కలిగిన కళాకారులు ప్రదర్శించే సాహస విన్యాసాలు, అద్భుతమైన సమతుల్యత, శారీరక నైపుణ్యం ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేయనున్నాయి. అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనలకు ఆధునిక సాంకేతికతను జోడించడం ఈ ఫెస్టివల్ ప్రత్యేకతగా నిలుస్తోంది.

రాంబో ఇంటర్నేషనల్ సర్కస్ యజమాని సుజీత్ సర్కస్ రంగంలో సుదీర్ఘ అనుభవంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ప్రేక్షకులకు ప్రతిసారి కొత్త అనుభూతిని






అందించాలనే లక్ష్యంతో విభిన్న దేశాల ప్రతిభను ఒకే వేదికపైకి తీసుకువచ్చారు. రోబోటిక్ ఏనుగు వంటి ప్రత్యేక ఆకర్షణలు ఫెస్టివల్‌లో సందడి చేయనున్నాయి.

బుధ, గురువారాల్లో సాయంత్రం 4, 7 గంటలకు, శుక్రవారం మధ్యాహ్నం 1.30, సాయంత్రం 4, 7 గంటలకు, శని, ఆదివారాల్లో ఉదయం 11, మధ్యాహ్నం 1.30, సాయంత్రం 4, 7 గంటలకు ప్రదర్శనలు ఉంటాయి. దేశ రక్షణలో సేవలందిస్తున్న రక్షణ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు 30 శాతం ప్రత్యేక రాయితీ అందిస్తున్నారు. రాయితీ కోసం DEFENCE30 సంకేతాన్ని వినియోగించుకోవచ్చు. టికెట్లను బుక్‌మైషో ద్వారా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. అదేవిధంగా 83064 30643 నంబర్‌కు ఫోన్ చేసి టికెట్లను బుక్ చేసుకోవచ్చు. అంతర్జాతీయ కళాకారుల ప్రతిభ.. సాహస విన్యాసాల ఉత్కంఠ.. ఆధునిక సాంకేతికత వైభవం.. ఒకే వేదికపై కనువిందు చేయనున్న రాంబో ఇంటర్నేషనల్ సర్కస్ ఫెస్టివల్ హైదరాబాద్ ప్రేక్షకులకు ప్రత్యేక అనుభూతిని అందించనుంది.

# బి. నర్సింగ్ రావు - తెలంగాణ పునరుజ్జీవన ప్రతిభామూర్తి

### - బి. నర్సింగ్ రావుకు గౌరవ డాక్టరేట్ (Honoris Causa) ప్రదానం చేయనున్న డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

**హైదరాబాద్, అక్టోబర్ 2 (వన్‌నేషన్):** బి. నర్సింగ్ రావు తెలంగాణకు చెందిన అత్యంత విశిష్టమైన, బహుముఖ ప్రజ్ఞాశాలి సాంస్కృతిక వ్యక్తిత్వాలలో ఒకరు. సినీ దర్శకుడు, రచయిత, చిత్రకారుడు, ఛాయాగ్రాహకుడు, రంగస్థల కళాకారుడు, సంగీతకారుడు, సాంస్కృతిక దస్తావేజీకర్తగా ఆయన సాగించిన సుదీర్ఘ సృజనాత్మక ప్రయాణం తెలంగాణ కళా, సాంస్కృతిక వారసత్వాన్ని విశేషంగా సుసంపన్నం చేసింది. మా భూమి, మా ఊరు, దాసి, మట్టి మనుషులు వంటి మైలురాయి చిత్రాల ద్వారా తెలంగాణ భూదృశ్యాలు, మాండలికాలు, జానపద సంప్రదాయాలు, సామాజిక వాస్తవాలు, సామాన్య ప్రజల జీవన చిత్రణను జాతీయ, అంతర్జాతీయ సాంస్కృతిక వేదికలకు పరిచయం చేశారు.

వివిధ కళారూపాలను సమన్వయపరిచిన ఆయన సృజనాత్మక కృషి తెలంగాణ అమూల్యమైన సాంస్కృతిక జ్ఞాపకాలను భద్రపరచడమే కాకుండా, భారతీయ కళలు, సినిమా విస్తృత ప్రస్థానంలో తెలంగాణకు విశిష్టమైన కళాత్మక గుర్తింపును సుస్థిరం చేసింది. అందుకే ఆయన





"తెలంగాణ పునరుజ్జీవన ప్రతిభామూర్తి" (Telanganaµs Renaissance Man)గా సముచిత గౌరవాన్ని పొందారు.

# స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర

(1వ పేజీ తరువాయి)

స్వచ్ఛ అవార్డులతో సత్కరిస్తున్నామని చెప్పారు. ప్రతి ఇంటికి, పాఠశాలకు, గ్రామ పంచాయతీకి, మున్సిపాలిటీకి స్వచ్ఛత ఆధారంగా ర్యాంకులు ఇవ్వాలని సీఎం సూచించారు. చెత్తను సమస్యగా కాకుండా సంపదగా మార్చే విధానాన్ని అవలంభించాలన్నారు. రాష్ట్రంలో ఇంకా సుమారు 8లక్షల టన్నుల చెత్త తొలగించాల్సి ఉందని సీఎం తెలిపారు. జీరో గార్బేజ్ లక్ష్యాన్ని చేరుకునే వరకు అధికారులను వెంటాడతానన్నారు. రూఫ్‌టాప్ సోలార్‌ను విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. స్వచ్ఛ చల్లపల్లిని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో స్వచ్ఛతా కార్యక్రమాలు అమలు చేద్దామన్నారు. ఏటా అక్టోబరు 2 తేదీన నెట్‌జీరో, స్వచ్ఛతపై పనిచేసినవ్యక్తులు, సంస్థలకు అవార్డులు ఇచ్చే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. అనంతరం స్వచ్ఛతా వారియర్లు, ఎన్జీవో సంస్థలకు స్వచ్ఛాంధ్ర-2026 అవార్డులను ముఖ్యమంత్రి ప్రదానం చేశారు. స్వచ్ఛ కాలనీలు, అసోసియేషన్లు, సంస్థలకు ఈ అవార్డులు దక్కాయి. నెట్‌జీరో అంశంపై ఐఐటీ కాన్పూర్-స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మధ్య సీఎం సమక్షంలో ఎంఓయూ కుదుర్చుకున్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ, ఐఐటీ కాన్పూర్ ప్రతినిధులు ఒప్పందంపై సంతకాలు చేశారు. రాష్ట్రంలో చెత్త సమస్య పరిష్కారానికి సీఎం శాశ్వత ప్రణాళిక రూపొందించారని మంత్రి నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరాం, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లాల నుంచి స్వచ్ఛాంధ్ర అవార్డు గ్రహీతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులులు అర్పించిన ఏపీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జర్నలిస్టులు..

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 2 (వన్‌నేషన్):** మహాత్మా గాంధీ 156వ జయంతిని పురస్కరించుకొని ఏపీ డబల్యూ జే ఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో ఎమ్మిగనూరులోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విలేఖరులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలు కన్న కుల వివక్షలేని, సమానత్వంతో



కూడిన సమాజ నిర్మాణం కోసం విద్యార్థులు, యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు నిరంతరం ప్రతి ఒక్కరు ముందుండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏపీ డాబాల్యూ జే ఎఫ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేష్ గౌరవ అధ్యక్షులు ఖాసీమ్,దేవేంద్ర మూర్తి, తాలూకా అధ్యక్షులు షబ్బీర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ,ఉపాధ్యక్షులు ఖలీల్, ఎరుకల వెంకటేష్ శంకర్,ఆల్మద్దయ్య గౌడ్ ట్రేజరర్ ఖాదర్ బేగ్, సహకార కార్యదర్శి పులి సునీల్ నందవరం గౌరవ అధ్యక్షులు పార్ధ,సభ్యులు ప్రసాద్ రాజు,సోహెల్ సురేంద్ర,మురళి,మోష, ఇలియాస్ రమేష్ తదితర విలేఖరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ కి ఘన నివాళులు

**బాలాపూర్, 02అక్టోబర్ (వన్ నేషన్)** జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా బడంగ్పేట్ సర్కిల్ ఆఫీస్ వద్ద గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్, జీహెచ్ఎంసీ 57వ డివిజన్ నాదర్గుల్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను,





అహింసా సిద్ధాంతాన్ని, సత్యం మరియు శాంతి మార్గంలో ఆయన చూపిన బాటను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రజక వైస్ చైర్మన్ బంగారు బాబు, నాదర్‌గుల్ 57వ డివిజన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, 61వ డివిజన్ అధ్యక్షులు బంగారు అశోక్, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్ల గూడెం శ్రీనివాస్ రెడ్డిమహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్, రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ పుట్టగల జగన్, పెద్ద యాదవ్ కుమార్ గడ్డం చిన్న బావి సమరసింహారెడ్డి రామిడి చంద్రారెడ్డి భీమిడి చంద్రపాల్ రెడ్డి నవారు మల్లారెడ్డి దిండు శ్రీనివాస్ గౌడ్ కుమార్ గట్టు బాలకృష్ణ, పెత్తుల ఆనందరెడ్డి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి బాబు యాతం కుమార్ యాదవ్, రామిడి దిలీపురెడ్డి వంశీ, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# సత్యం, అహింసలే మహాత్మా గాంధీ మార్గం

### -ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

**బాలాపూర్, అక్టోబర్ 2 (వన్ నేషన్) :** అహింసను ఆయుధంగా, సత్యాన్ని మార్గంగా చేసుకుని కోట్లాది భారతీయుల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నాదర్‌గుల్ డివిజన్ (57) లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సత్యం, అహింస, సహనం, మానవత్వం మరియు సామాజిక బాధ్యత వంటి మహోన్నత విలువలను స్వయంగా ఆచరించి ప్రపంచానికి చాటిచెప్పిన గాంధీజీ జీవితం యావత్ మానవాళికి నిత్య స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన చూపిన సత్యం, అహింస మార్గంలో ప్రతి ఒక్కరూ పయనిస్తూ సమాజంలో శాంతి, ఐక్యత,



మానవతా విలువలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ ఆశయాలే మనందరికీ మార్గదర్శకమని, ఆయన అడుగుజాడల్లో నడవడమే మనం ఆ మహనీయునికి ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కవాడిగూడలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**కవాడిగూడ,అక్టోబర్ 2 (వన్ నేషన్):** అక్టోబర్ 2న జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కవాడిగూడలోని ఇంగ్లీష్ యూనియన్ హైస్కూల్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించి.. భారత స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. గాంధీజీ పాటించిన అహింసా మార్గం, దేశ ప్రజలకు ఆయన అందించిన స్ఫూర్తిని



గుర్తుచేస్తూ.. అహింస యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. దేశం కోసం గాంధీజీ చేసిన సేవలను నేటి తరం కూడా గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పులిగారి గోవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపల్ స్వర్ణలతతో పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.